క్లుప్తంగా

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

హత్నూర(సంగారెడ్డి): ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇతర గ్రామాలకు నడుచుకుంటూ వెళ్లే పేద విద్యార్థులకు శనివారం ఉచితంగా 32 సైకిళ్లను పంపిణీ చేశారు. మండల పరిధిలోని లింగాపూర్ గ్రామం నుంచి సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లే 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం సిరిపురం ఉపాధ్యాయురాలు ఉమారాణి, లింగాపూర్ సర్పంచ్ చర్ల లక్ష్మీమణయ్య ప్రత్యేక చొరవతో హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆర్గనైజేషన్ సభ్యులు సుభాష్‌ను కలిసి విద్యార్థుల పరిస్థితిని వివరించారు. దీంతో వెంటనే స్పందించిన సుభాష్ హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ వారితో మాట్లాడి లింగాపూర్ గ్రామానికి చెందిన 32 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసిన వారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్పంచ్, లింగాపూర్, సిరిపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ అడ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



డీఏఓకు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

నారాయణఖేడ్: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు తాహెర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రేషన్ డీలర్ల సంఘం నాయకులు, బాధ్యులతో కలిసి శనివారం ఖేడ్ ఆర్డీఓ కార్యాలయంలో డీఏవో చంద్రకళకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం తాహెర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తామని అనేక హామీలిచ్చినా నేటికీ పరిష్కరించకపోవడంతో రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ పిలుపుమేరకు శనివారం నుంచి రేషన్ దుకాణాల బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, ఇతర బాధ్యులు మహేశ్వర్, ఆగం గౌడ్, సంగయ్య, శంకర్, సంగొెట్టి, బ్రహ్మయ్య, అశోక్‌గౌడ్, కృష్ణాగౌడ్, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



నీలం మధుతో విద్యార్థులు

పటాన్‌చెరు టౌన్: హరీశ్‌రావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలో ప్రజలందరికీ వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా పటాన్‌చెరు మండల పరిధి చిట్కుల్ గురుకుల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరీశ్‌రావుకు ప్రభుత్వం ఏ శాఖ అప్పగించినా సమర్థవంతంగా పనిచేస్తూ ఆశాఖలకు వన్నె తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు దుర్గయ్య, మురళీ, వెంకటేశ్, రాజ్ కుమార్, గురుకుల వసతిగృహం ప్రిన్సిపాల్ ప్రమోద, విద్యార్థినులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తాం



సుధాకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

నారాయణఖేడ్: మండల పరిధిలోని ర్యాకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆదాయపు పన్ను రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ సుధాకర్‌నాయక్ తెలిపారు. శనివారం పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సుధాకర్‌నాయక్‌ను సన్మానించారు.

నేడు రక్తదాన శిబిరం

నారాయణఖేడ్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రిలో ఈ నెల 4న ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.



జిన్నారం: గుమ్మడిదలలో ఎడ్ల బండిపై ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



కొండాపూర్‌లో..



ఝరాసంగంలో..

రైతు అభ్యున్నతే లక్ష్యం

జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై రైతులతో కలిసి భారీగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం రైతుబీమా, రైతుబంధు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని వివరించారు.



జోగిపేటలో..



జహీరాబాద్‌లో..



నారాయణఖేడ్‌లో..



కంది: మహిళా రైతును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

కొండాపూర్(సంగారెడ్డి): పాఠశాలలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశాంక్ అన్నారు. ఈ మేరకు శనివారం అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేఖకు వినతిపత్రం అందజేశారు. అనంతరం శశాంక్ మాట్లాడుతూ జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు, తాగునీరు, తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడిని అరికట్టడంతో పాటు గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ నగర కార్యదర్శి, వెంకట్, దినేష్, తానాజీ, మోహన్, శివ, హర్షిత్ పాల్గొన్నారు.

రైల్వే ప్రమాద మృతులకు సంతాపం



మౌనం పాటిస్తున్న నాయకులు

జహీరాబాద్: ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మరణించిన వారికి బీజేపీ నాయకులు సంతాపం ప్రకటించారు. శనివారం జహీరాబాద్‌లోని అతిథిహోటల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. బీజేపీ కార్యకర్తల సమావేశానికి కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల రావాల్సి ఉండగా రైలు ప్రమాదం కారణంగా సమావేశం రద్దయినట్లు తెలిపారు. మృతులకు సంతాపం ప్రకటించిన వారిలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌గౌడ్, పార్టీ నాయకులు ఉన్నారు.

లింగాయత్ ర్యాలీని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న పృథ్వీరాజ్

సదాశివపేట(సంగారెడ్డి): ఈ నెల 4వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న వీరశైవ లింగాయత్ బహిరంగసభ ర్యాలీని విజయవంతం చేయాలని వీరశైవ లింగాయత్ లింగబలిజ పట్టణ అధ్యక్షులు పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మంజీరా రైతు సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ సాధనకై లింగాయత్‌లు రూ.10వేల కోట్లతో ఫైనాన్స్ కల్పించి 90 శాతం సబ్సిడీపై రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 లక్షల మంది లింగాయత్ సోదరులు ఉన్నారన్నారు. లింగాయత్‌లు రాజకీయంగా ఎదగడానికి వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 10 ఎమ్మెల్యే స్థానాలు, 4 ఎంపీ సీట్లు కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో నాయకులు సంగొెట్టి, బస్వరాజ్, విజయ్, మహేశ్, సంగన్న, రాజేష్, విజయ్ పాల్గొన్నారు.

భవనానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల పరిధిలోని కొత్తపల్లిలో రూ.5లక్షలతో నిర్మించనున్న కురుమ సంఘ భవనానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ మల్లేష్, ఖేడ్ నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్గొండ, నిజాంపేట్ మండల శాఖ అధ్యక్షులు భూమేష్, సాయి, అంజన్న పాల్గొన్నారు.

ఖేడ్ ఎస్ఐగా ఏడుకొండలు



ఏడుకొండలు

నారాయణఖేడ్: పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఏడుకొండలు నియమితులయ్యారు. రాయికోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న ఏడుకొండలును ఖేడ్ ఎస్ఐగా, ఖేడ్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డిని రాయికోడ్ ఎస్ఐగా బదిలీచేస్తూ జిల్లా ఎస్పీ రమణకుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ సూచనతో బదిలీ జరిగినట్లు తెలుస్తోంది.

వట సావిత్రి పూజలు

జహీరాబాద్: పట్టణంలోని శివాలయం వద్ద మహిళలు శనివారం ఆలయం ప్రాంగణంలోని రావి చెట్టుకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి



కంగ్టి: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు



రామచంద్రాపురం: చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తడ్కల్‌లో నిర్వహించిన బడిబాట అవగాహన ర్యాలీలో ఎంఈఓ శంకర్, మండల రైతు సమన్వయకర్త కోట ఆంజనేయులు, సర్పంచ్ మనోహర్, ఎంపీటీసీ శ్రీకాంత్‌తో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లీనగర్ గ్రామం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మహేశ్వరి, వార్డుసభ్యుడు వీరేశం, నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చెర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. జెడ్పీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబేర్, బాల్‌రాజ్, సీఆర్పీ విఠల్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బడిబాట కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం పట్టణంలో ఎంఈఓ జెమినీకుమార్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేరి్పంచాలని తల్లిదండ్రులను కోరారు. వేరువేరుగా జరిగినగణిత శ్రీనివాస్ రాథోడ్, శ్రీబాలజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓ పీపీ రాథోడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండల పరిధిలో ‘డోర్ టూ డోర్ ప్రోగ్రాం’లో భాగంగా ఇంటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ పీపీ రాథోడ్ మాట్లాడుతూ జూన్ 3 నుంచి 9వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలు వివరించాలన్నారు. పాఠశాలలో పునఃప్రారంభం రోజున ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు.



జోగిపేట ఆస్పత్రిలో అన్నదానం చేస్తున్న నాయకులు



మంత్రి హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షల వెల్లువ

జిల్లా వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదినం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీగా కేక్‌లు కట్ చేశారు. పలుచోట్ల అన్నదానాలు, పూజలు నిర్వహించారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



పెద్దలోడి రైతు వేదికలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ శరత్

బాగారెడ్డి సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

జహీరాబాద్: దివంగత బాగారెడ్డి జిల్లాకే కాకుండా రాష్ట్రానికి అందించిన సేవలు ఎనలేనివని డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం బాగారెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రిగా, ఎంపీగా బాగారెడ్డి అనేక సేవలు అందించారన్నారు. జహీరాబాద్ ప్రాంతం ఆయన మూలంగానే ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరోత్తం, రాందాస్, అడివిరెడ్డి, శివాజీపాటిల్, సద్పృద్దిన్‌గౌరి, స్వామిదాస్, నాగిశెట్టి, మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, బుచ్చిరెడ్డి, పాండురంగారెడ్డి, అప్సర్ దిల్‌దార్ పాల్గొని నివాళులర్పించారు.

సంక్షిప్త వార్తలు

- **నేడు రక్తదాన శిబిరం**

పటాన్‌చెరు టౌన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు పురస్కరించకొని పటాన్‌చెరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఇస్నాపూర్ సమీపంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సీఐ వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి యువత అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

- **ఘనంగా లక్ష తులసి అర్చన**

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలోని గొల్లగూడెంలో కౌన్సిలర్ మనీలామల్లేశం ఆధ్వర్యంలో శనివారం లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా తులసి దళాలతో పూజించారు. మహేశ్వరశర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

- **సైకిళ్లు పంపిణీ**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెపల్లి లలితాసోమిరెడ్డి సైకిళ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి మహిళలకు 5 కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు.

- **సెల్‌ఫోన్ అందజేత**

నారాయణఖేడ్: మండలంలోని గంగాపూర్‌కు చెందిన అబ్బెంద నారాయణ రెండు నెలల క్రితం సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ మేరకు బాధితుడు పోలీసుశాఖ సూచించిన పోర్టల్‌లో మీసేవ ద్వారా వివరాలను నమోదు చేయించాడు. సెల్‌ఫోన్ ఆన్‌లో ఉన్నట్లు పోర్టల్‌లో గుర్తించారు. దాన్ని స్వాధీనం చేసుకుని శనివారం ఖేడ్‌పలీసుతాణాకు బాధితుడిని పిలిపించి ఎస్ఐ వెంకట్‌రెడ్డి అందజేయగా కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

- **నేడు హిందూ సామ్రాజ్య దినోత్సవం**

నారాయణఖేడ్: ఖేడ్‌లోని శ్రీసత్యసాయి సేవా నిలయంలో ఈ నెల 4న ఆదివారం సాయంత్రం చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకమైన రోజును పురస్కరించుకొని సామ్రాజ్య దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ ఖేడ్ ఖండకార్య వాహవడిత్యా ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ జంగం పవన్‌కుమార్ హాజరవుతున్నారని చెప్పారు. హిందూ బంధువులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

- **నిత్యావసర సరుకుల పంపిణీ**



జోగిపేట(అందోల్): జోగిపేటలో డీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని సంగుపేట గ్రామంలో రెండు నిరుపేదల కుటుంబాలకు చెందిన ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సభ్యుడు దుద్యాల శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ తన తండ్రి దుద్యాల గోపాల్, తాత డాకూరి గాలయ్య జ్ఞాపకార్థంతో సంయుక్తంగా ఈ సంస్థను ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వెంకటేశం గౌడ్, శేఖర్, సాయి పాల్గొన్నారు.

- **5 నుంచి ప్రతిష్ఠాపన మహోత్సవాలు**

నారాయణఖేడ్: మండలం చల్లగిద్ద తండాలో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీవరకు త్రయాహ్నిక జగదాంబ, సేవాలాల్, రాంరామ్‌మహారాజ్, నంది, శిఖర, ధ్వజమూర్తి యంత్రస్థిర ప్రతిష్ఠాపన మహోత్సవాలను నిర్వహించనున్నట్లు బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. మహారాష్ట్రలోని పొరాదేవి ఆశ్రమ పీఠాధిపతి బాబుసింగ్ మహారాజ్, అఖిలభారత సాధు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్ పాల్గొంటారని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

- **కాంగ్రెస్‌లో చేరిక**

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ అరుణయాదగిరి ఆదివారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా సర్పంచ్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకుంటారని తెలిపారు.

- **రేషన్ డీలర్ల నిరసన**

సదాశివపేట(సంగారెడ్డి): రాష్ట్ర వ్యాప్తంగా చౌకధరల దుకాణాల డీలర్ల హక్కుల సాధనకు జిల్లా జేఏసీ పిలుపు మేరకు శనివారం నుంచి రేషన్ దుకాణాల నిరవధిక బంద్ కార్యక్రమంలో భాగంగా డీలర్లు రేషన్ దుకాణాలను బంద్ చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బసంతప్ప, ప్రభాకర్, నాయకులు అన్నిశెట్టి మల్లేశం, సత్యంగౌడ్, ఉల్లిగడ్డల బస్వరాజ్, శ్రీనివాస్, కార్తీక్, వినోద్, శివకుమార్ పాల్గొన్నారు.

- **వైకుంఠ రథంపై కూలిన చెట్టు**



జహీరాబాద్: ప్రభుత్వాస్పత్రిలో నిలిపి ఉంచిన వైకుంఠరథంపై శనివారం చెట్టు కూలడంతో పూర్తిగా ధ్వంసమైంది. మరమ్మతుల కోసం ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సేవా సమితి సంస్థ సభ్యులు కోరారు.

- **ఎంపీని కలిసిన ఇందూరి కృష్ణ**

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌కు చెందిన యువజన సంఘాల జిల్లా నాయకులు ఇందూరి కృష్ణ తన జన్మదినం సందర్భంగా శనివారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

- **దివ్యాంగుడికి ఆర్థికసాయం**



హత్నూర(సంగారెడ్డి): రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని సాధువునగర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు చెక్కల లక్ష్మణ్‌కు ఆర్థిక సహాయం అందజేసినట్లు బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు శివశంకరరావు తెలిపారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రావు, సాదుల్లనగర్ సర్పంచ్ భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- **6 ఏళ్ల బాలుడికి బ్రెయిన్ ట్యూమర్ చికిత్స**

సంగారెడ్డి మున్సిపాలిటీ: 6 ఏళ్ల బాలునికి బ్రెయిన్ ట్యూమర్ చికిత్సను సంగారెడ్డిలోని హోప్ న్యూరో హాస్పిటల్ వైద్యులు శనివారం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పుల్కల్ మండలం, ఇటిక్యాల గ్రామానికి చెందిన రోహిత్ 8 సెంటీమీటర్ల పరిమాణంలో బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. ఆ కుటుంబం ఖరీదైన చికిత్సను భరించలేని స్థితిలో ఉన్నందునా తమ ఆస్పత్రిలో వైద్యం అందించి సర్జరీ చేశామని తెలిపారు. అదేవిధంగా సంగారెడ్డిలోని రాజంపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే యువకుడి పెద్ద కణితిని తొలగించడానికి 5 గంటల సమయంతో సక్సెస్ చేశామనన్నారు.

- **కార్మికులకు న్యాయం చేయాలి**

జిన్నారం(పటాన్‌చెరు): అక్రమంగా పరిశ్రమను లాక్‌డౌన్ చేయటంతో కార్మికులు రోడ్డుపడే పరిస్థితి ఏర్పడిందని, కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షులు, హార్టెక్స్ రబ్బర్ పరిశ్రమ కార్మిక అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొల్లారం పారిశ్రామిక వాడలోని హార్టెక్స్ రబ్బర్ పరిశ్రమను అక్రమంగా లాకౌట్ చేయటాన్ని నిరసిస్తూ గత 15రోజులుగా కార్మికులు పరిశ్రమ ముందు బైఠాయించారు. శనివారం పరిశ్రమ కార్మిక యూనియన్ అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ర్యాలీ చేపట్టారు. దీక్ష నిర్వహించేందుకు గాను వరప్రసాద్‌రెడ్డి రూ.లక్షను నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చంద్రయ్య, రాజ్‌గోపాల్, శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, ఉమాకాంత్, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

- **పారిశుధ్య సిబ్బందికి చీరల పంపిణీ**

జహీరాబాద్: ప్రభుత్వ ఆస్పత్రికి విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి, మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామ రవికిరణ్ మున్సిపల్ కార్మికులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. శనివారం మంత్రి హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని దుస్తులను అందజేసినట్లు రవికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాములు, మొహియొద్దీన్, యాకూబ్, కిషన్ రాథోడ్, దత్తాత్రి, సందీప్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- **పర్యావరణాన్ని పరిరక్షించాలి**

కొండాపూర్(సంగారెడ్డి): ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షించాలని కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ తెలిపారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య పరిరక్షణలో సైకిల్ పాత్ర అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం సైకిల్ మానవ జీవితంలో ఒక భాగంగా ఉండేదని, ప్రస్తుతం వాహనాల సంఖ్య పెరగడమే కాక వాతావరణం కలుషితమవుతుందన్నారు. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైకిల్ వాడడం వలన శరీరానికి కావాల్సిన సరైన వ్యాయమం దొరకడమే కాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.